# ఆపద్బాంధవులు

శ్రీగుణతి కుచేలరావు విశాల నయనాలతో ప్రపంచాన్ని ఒక్కసారి పరికించాడు నల్లటి ముసుగులో నిద్దరపోతున్నట్లు తోచింది ప్రపంచం

తనను మోసుకువచ్చిన రైలుబండి తిరిగి మరి కొంతమందిని మోసుకొని భావురుమంటూ వెళ్లింది అవులించాడు కుచేలరావు కడుపు ఖాళీగా వున్నట్లు, ఏవేవో జ్వాలలు బయలుదేరినట్లు తోచింగి "ఈ జానెడు పొట్టకోసమేగదా ఈ జనం తాపత్రయ పడుతోంది" అని నిట్టూర్పు విడిచాడు

తలెత్తి తిరిగి చీకట్లోకి చూచాడు ఎదురుగా కొండ మంచుకప్పు వేసుకొంటున్నది చలిగాలికి రెపరెపలాడిన దేహం పైని వెంట్రుకలు నిగుడ్చాయి

ఇలా ఎంతసేపని నిల్చోటం? అప్పటికి ఊరు మాటుమణిగింది ఎక్కడికి వెళ్లేట్లు ఎవరిని పలకరించేట్లు? తనను ఆహ్వానించిన సంఘంవారు కనీసం ఎడ్రసన్నా యిచ్చారుగాగ. పోనీ ఫలాని నాటకొలవారు ఎక్కడ వుంటారని అడిగి తెలుసుకొందామనుకొన్నా యీ రాత్రప్పుడు ఎవర్ని కదిపితే ఎవరూరుకొంటారు నాటకొలవారు రాత్రిళ్లు నిద్దరపోరని తనకు అనుభవంలో తెలిసిన విషయమైనప్పటికీ ఎక్కడని వెదకటం? అయినా ఈ మహాపట్టణంలో ఏ మారుమూల వుందో అది! ఆ పిలిచినవాళ్ళు పోనీ దారి ఖర్చులకని అయిదో పదో పంపిన పాపాన్న పోయేరుకొరు తనకన్నా నిర్భాగ్యులు కామోసని సరిపెట్టకొన్నాడు

ఆత్మారాముడు బుసలు కొడుతున్నాడు. ఇప్పుడు తనను పట్టుకొన్న సమస్య హామ్లెట్ సమస్యకన్నా జటిలమయింది భారత ప్రభుత్వపు ఆర్థిక సమస్య తన సమస్య ముందు బలాదూర్ ఈ రాత్రికి ఎచ్చోట ఎట్లు మేను వాల్చవలె?

కనురెప్పలు బరువెక్కి కళ్ళు మూసుకుపోతున్నాయి నిద్రముందు ఆకలి ప్రవాహం తగ్గుతున్నట్లు తోస్తోంది

తనదగ్గర ఒక లెదరు హాండ్ బాగ్ తప్ప అట్టే బరువు సామగ్రిలేదు నిజానికి అది లేకపోను-మరీ బాగోదని 'రావు'దగ్గర ఎరువు తెచ్చుకొన్నాడు ఆ మాటకొస్తే ఈ సిల్కులాల్చీ, గ్లాస్కో పంచె మాత్రం తనవా ఏమిటి? చెప్పగూడదు మరీ పబ్లీగ్గా అలాంటి విషయాలు అయినా తనకీ ఖట్టలు సదుపాయంగా లేవు! గళ్ల లుంగీ, మోచేతుల బనీనే హాయిగా వుంటేవి

తనకేదో సన్మానం చేస్తారని గదా యీ బాధలకోర్చి అయిగురూపాయల అరువుతో యిక్కడకివచ్చి పడింది అయినా వాళ్లు స్టేషనుదగ్గరకు వస్తామని చెప్పి రాలేదు నిజానికి అది వాళ్ల తప్పుగాదు మరుసటి రోజు వునయాన ఆరుగంటలబండికి స్టేషనుకు వస్తామని వాళ్లు వ్రాసినా, సదుపాయంగా వుంటుందిగదా అని ముందుగా యిలా వచ్చిపడ్డాడు ఇద్దరు ముగ్గురిని ఫలానా సమాజం ఎక్కడ అని పలుకరించినా జవాబిచ్చిన పాపానపోయారు కొరు మొత్తానికి ఎలాగైతేనేం పొరపాటే జరిగిపోయింది జరిగిపోయిందాన్ని పట్టుకు విచారించడంలో ప్రయోజనం లేదు

## కొమాండూరి

వెయిటింగు రూంలో పడుకోవటానికి అనుమతి దొరకటమనేది దుర్లభం వాచ్‌మన్‌తో ఇంటర్వ్యూ అయింతరువాతనే ఎంట్రెన్సు 'ఎంట్రెన్సు ఫీ' కట్ట సమర్థులైనవారికే ఇంటర్వ్యూలో గెలుపు, అంత సమర్థతే వుంటే 'ఎయిర్ కండిషను' రూంలో బసచేసి వుండేవాడు ప్లాట్ ఫారాన్ని గుత్తకు పుచ్చుకొన్న రైల్వే పోలీసులు లాఠీలు తిప్పుకొంటూ పహరా యిస్తున్నారు.

ఇక అక్కడ నిలుచుండి లాభంలేదు. వూరుమీదికి పడ్డాడు అన్నట్లు యీ పట్టణంలో "సిటీ రూల్సు" ప్రవేశపెట్ట బడ్డాయని విన్నాడు చూచాయగా అయిడియా! ఇప్పటికైనా ఇలాంటి అయిడియా తట్టినందుకు యమబుఱ్ఱకు అభినందనలు తెలుపుకొన్నాడు


అంత నడివీధి, అంత మరువీధిగాని ప్రదేశంలో విశాలమైన అరుగు లెక్కడైనా కనిపిస్తాయా అని చూచాడు. ఈ రోజుల్లో అరుగులు కట్టించుకోవటం పోటయిపోయింది— పిదప కాలం! కావ్యాలలో ఆ మాటకొస్తే, పేదరాసి పెద్దమ్మ కథలలో అరుగులమీదపడుకొన్న పెద్దమనుషులు ఘన కార్యాలెన్నో చేశారు "ఆముక్త మాల్యద"లో ఒకానొక కవిపుంగవుడు స్వగతంగా మాట్లాడుకొన్న రెండు సంస్కృత శ్లోకపాదాలతో కొమాండు దైవ రాజు కన్నులు తెరిపించాడు సరేలే!– ఈ ఆలోచనలతో ప్రస్తుత సమస్య తీరదుగా!

అతి ప్రయత్నంమీద కొస్త చీకటిగా ఉన్న రెండు అరుగులు కనుపించాయి. మాసంతసులమేడ అది సంపన్నుల యిల్లది పూర్వకాలపు శోభ తరిగిపోకుండా కాపాడుకు వస్తున్నట్లుంది. హాండ్ బాగ్ లోని తుండు బయటకుతీసి అరుగుకు ఒకవైపున శుభ్రపరచి పక్కపరచి పడుకొన్నాడు మళ్ళీ తనకు దణుకు ఆరంభమయింది ఒకవైపు చలిగాలి వరోకవైపు పొలకాతిగచ్చు! పోనీలే ఏదో యీ రాత్రి గడిస్తే ఎలాగూ ఆ సమాజంవారు కాలువయివ్వకుండా పోరు రేపటినుంచి మూడంకె వేసి వెచ్చగా గుర్రు పెట్టి నిద్దరపోతూ యీశితాకాలంగడుప వచ్చు ఇవ్వరూ–వాళ్లు మానాన్న వాళ్ళు పోతారు

వీధి చివర్న ఏవో తలుపులు చప్పుడవు)



వరుడు శ్రీ యలమంచిలి రామచంద్రరావు (బి ఎస్‌సి) వధువు విజయలక్ష్మి (కృష్ణాజిల్లా పంచాయతీబోర్డు అధ్యక్షులసంఘము ప్రెసిడెంటు, కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ చెన్నుపాటి రామకోటయ్యగారి కుమార్తె) ఏప్రిల్ 28 రాత్రి పడమటలంకలో వివాహం వైభవంగా జరిగినది



ప్రకృతి రామణీయకానికి నిలయమని పేరొందిన హిమాలయాలో 'మనలీ' అనే పట్టణం దేశంలో 'సెలవు సెలవు'ను అభివృద్ధి చేయడానికై ప్రభుత్వం ఆరంభించిన కార్యక్రమం క్రింద ఈ కేంద్రం బాగా వృద్ధి కెక్కింది విదేశీయాత్రికులు పలువురు వస్తున్నారు.

# ★ అపద్బాంధవులు ★

తున్నాయి గస్తీ పోలీసులహంగా మాకోటోలు! వీళ్ళలాఠీదెబ్బలకు తలుపులు బద్దలవుతా యేమో ననిపిస్తుంది దవ్వుడు క్రమంగా సమీపిస్తోంది వచ్చారు రానే వచ్చారు ఇద్దరుభటులుఅరుగుమెట్లెక్కి బాటరీ లైటువేశారు ఖర్మ వాళ్ళగమనాన్ని పరికించుతూ రెప్పవాల్చనికుచేలరావుకళ్లు అలాగే వుండిపోయాయి

తనకు దగ్గరగావచ్చాయి రెండురెళ్ళ బూటుసకాళ్లు!

"ఎవరునువ్వు?" ఒక కంఠం!

"ఎందుకు వచ్చావు?" మరొక కంఠం!

"సిటీరూల్సు ప్రకారం వీధి అరుగులమీద పడుకోకూడదని తెలీదూ?" తిరిగి మొదటికంఠం

అప్పటికి లేచికూర్చున్నకుచేలరావు తెలుసన్నట్టు తలవూపాడు

"మరి!" రెండో కంఠం!

"అబ్బాయ్! నీ వ్యవహారం బాగాలేదు గాని స్టేషనుకుపద!" మొదటి కంఠం

అచేతనవుగావాలి ద్వాపరయుగంలో కృష్ణపరమాత్మ అవతరించిన ప్రదేశం, కలియుగంలో గాంధీమహాత్ములవంటి పరమపూజ్యులు వీళ్ల తరబడి నివాసం కల్పించుకొన్న ప్రదేశం! ఆహా! ధన్యోస్మి!

కుచేలరావు "నైట్ డ్యూటీ"లో వున్న ఇన్‌స్పెక్టరుగారి ముందుహాజరుపరచబడ్డాడు

"ఏమయ్యా రాత్రి పదకొండు దాటిం తరువాత కూడా రోడ్లమీద తిరగటమేగాక వీధిఅరుగుల మీద పడుకోటంలో నీ వుద్దేశ్యం ఏమిటి? నీకక్కడ ఏం పని? సిటీ అనుకొన్నావా? మఠ మనుకొన్నావా?" ఏం చేయటం! తనకు తెలియని విషయం గాదు తప్పదు మరి! చేశాడు

తన మౌనాన్ని భరించలేని ఇన్‌స్పెక్టరు చిరాకుతో "ఏయ్ టూనాట్ వన్ లోపలికి తీసుకెళ్ళి వుదయాన్నే పంపించేయ్!" అన్నాడు

బ్రతికాను భగవంతుడా! ఇంకా నయం బాలుగు ప్రహరించారుగారు! అనుకొంటూ టూనాట్ వన్‌నుఅనుసరించాడు కుచేలరావు

ఒక బల్ల చూపించి "పడుకో!" అన్నాడు టూనాట్ వన్ పడుకోబోతూ జేబులో చిల్లర డబ్బులున్నాయేమో తడుముకొన్నాడు టూనాట్ వన్ కళ్ళు విచ్చారినయ్! ఒట్టి చేతులు బయటకు రావటంతో తిరిగి ముడుచుకుపోయినయ్

"లేవయ్యా లే! మహా యింకా నిద్రపోతున్నావ్! ఇదేం అత్తారిల్లనుకొన్నావా యేం!" అంటూ లేపాడు తెల్లవారుతుండగా మిస్టర్ టూనాట్ వన్!

బద్ధకంగా ఒళ్ళు విరుచుకొని, బయటికి వస్తూ నైట్ డ్యూటీలోంచి రిలీజవబోతున్న ఇన్‌స్పెక్టరుకు 'థ్యాంక్స్' చెప్పకుండా వుండలేకపోయాడు, కుచేలరావు

చిరాకుగా వున్న ఇన్‌స్పెక్టరు మొహాన్ని మననంచేసుకొని నవ్వుకుంటూ రైలు స్టేషను వైపుకు దారితీశాడు కవి కుమారుడు కుచేలరావు